MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC
hmda Growing Global
TS-bPASS

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 15-05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# కులమే కాదు పరిపాలన

# సైతం అస్తవ్యస్తమే..



మరింత సమాచారంతో మరో క్రైమ్ మిర్రర్ కథనం ద్వారా మీ ముందుకు..

- మంచిర్యాల నుండే ఆ జిల్లా బాధ్యతలు ఆపరేటింగ్...
- ప్రభుత్వ వాహన బిల్లులకు చిల్లు... తనకు నచ్చిన వారికే బిల్లు..
- జిల్లా పర్యటనలు శూన్యం.. నచ్చిన వారికి అదనపు బాధ్యతలు.. నచ్చని వారికి మెమోలు..

(క్రైమ్ మిర్రర్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో)

ఉమ్మడి ఆదిలాబాద్ పరిధిలో పని చేస్తున్న ఓ వ్యవసాయ అధికారి ఆగడలు రోజురోజుకు పెచ్చుమీరుతున్నాయి.. తనపై తోటి సిబ్బందే కలెక్టర్ కి పిర్యాదు ఇచ్చిన తీరుపై జిల్లా వ్యాప్తంగా ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు.. రాజ్యాంగ బద్ధంగా ఉద్యోగం చేస్తూ, కుల దుహంకారం ప్రవర్తిస్తున్న అతగాడిపై, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా చర్చనీయంశంగా మారింది.. ఉన్నత సామాజిక వర్గంలో పుట్టిన ఆ జిల్లా వ్యవసాయ అధికారి, నకిలీ దళిత కార్డును ఉపయోగించి గద్దెను ఎక్కినట్లు ప్రచారం జోరుగా కొనసాగుతుంది..!? కులమే కాదు అతని పరిపాలన సైతం, అస్తవ్యస్తంగా మారిందంటున్నారు తోటి సిబ్బంది..!? తాను జిల్లాలో నివాసం ఉండకుండా, మంచిర్యాలలో ఉంటున్నట్లు, అక్కడి నుండే డ్యూటీకి రాకుండా రిమోట్ ఆపరేట్ చేస్తున్నట్లు అనేక ఆరోపణలు వస్తున్నాయి..!? వాహన బిల్లులకు సైతం చిల్లులు పెడుతున్నట్లు, నచ్చిన వారికి ఇల్లీగల్ గా కూడా పైకం చెల్లిస్తున్నట్లు తెలుస్తుంది..!? జిల్లా కలెక్టర్ కి తెలియకుండా, రాష్ట్ర కమిషనర్ కి తెలియకుండా చాలా గోరాలు చేస్తున్నాడనే విమర్శలు ఎక్కువగా వినపడుతున్నాయి..!? రాష్ట్ర ప్రభుత్వం ఆ అధికారి కుల ధ్రువీకరణపై సమగ్ర విచారణ చెయ్యాలని, నిజానిజాలు బహిర్గతం చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, దళిత వర్గ నాయకులు డిమాండ్ చేస్తున్నారు..

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది..**

# ఇందిరమ్మ ఇల్లు అర్హులకే దక్కేనా....?

**- అర్హుల జాబితాలో లేనప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**- ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ జాబితా పై గోప్యంగా ఉంచుతున్న అధికారులు, పంచాయతీ కార్యదర్శులు**



**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి 17 నెలలుగా ఎంతో మంది పేదలు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. కానీ గ్రామాలలో అధికార పార్టీ నాయకుల ఇందిరమ్మ కమిటీలు ఇష్టా రాజ్యాంగా నడుస్తుంది. నేలకొండపల్లి మండలంలో పూరి గుడిసె ఉన్నవాడికి కాకుండా ఎకరాలు పొలం వెహికల్ రిజిస్ట్రేషన్ ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలుస్తుంది. పంచాయతీ కార్యదర్శులని వివరణ అడిగితే లిస్ట్ ఇంకా ఫైనల్ కాలేదని బుక్కయిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో ఇదే అదునుగా ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని కొంతమంది నాయకులు కమిషన్లు కూడా వసూలు చేస్తున్నట్టు సమాచారం. కొందరు ఆరు నెలల క్రితమే పాత ఇల్లు కూల్చుకొని ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నవారు చాలామంది ఉన్నారు. ప్రభుత్వ అధికారులు మాత్రం పూర్తిగా అధికార పార్టీ నాయకుల కనుసన్నలలో పనిచేస్తున్నారు. నిజమైనా పేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు దక్కేలా కనిపించడం లేదు. గతంలో కట్టిన ఇంటికి స్లాబ్ వేసుకునేందుకు బిల్ ఇప్పిస్తామని మరి కొంతమంది బ్రోకర్లు పైరవీలు చేస్తున్నారు. అధికారులు మాత్రం ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితా ను బహిరంగ పర్చటం లేదు. గతంలో అర్హత జాబితాలో లేకుండా ఉన్నవారికి సైతం ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు గ్రామాలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అసలు ఇందిరమ్మ ఇండ్లు ఈ సంవత్సరం వచ్చేనా నిజమైన లబ్ధిదారులకు దక్కుతాయో లేదో అని లబ్ధిదారులు ఆందోళనలో ఉన్నారు.లి

# నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి..!



**-మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన భాజపా శ్రేణులు**

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక హామీలను ఇచ్చి అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన కింద చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డులలో వార్డుల వారీగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఒక్కొక్క వార్డుల్లో సుమారుగా 200 దరఖాస్తులు ప్రజలు ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టుకున్నారని, ఇప్పుడు ప్రజలు పెట్టిన దరఖాస్తులను స్వీకరించకుండా కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వాళ్ళను మాత్రమే లబ్ధిదారులుగా ప్రకటించినట్లుగా తమకు తెలిసినదని అన్నారు. నిజమైన లబ్ధిదారులని ఎంపిక చేసి వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించవలసిందిగా కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. లేనిపక్షంలో నిజమైన లబ్ధిదారులను గుర్తించే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మలేష్ యాదవ్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ, ముత్యాల భూపాల్ రెడ్డి, ఊడుగు వెంకటేశం గౌడ్, వనం ధనంజయ, కడారి ఐలయ్య యాదవ్, అమృతం దశరథ, ఊడుగు శ్రీశైలం గౌడ్, కంచర్ల వెంకట్ రెడ్డి, వరగంటి భానుప్రకాష్, వంగాల రమాకాంత్, వనం హరికృష్ణ, పస్తం వెంకటేశం, అప్పం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఓ మహా వృక్షం: రాపోలు నరసింహ

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉద్భవించినటువంటి పార్టీ అని, తెలుగుదేశం పార్టీ మహా ఓ వృక్షం అని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాపోలు నర్సింహ అన్నారు. బుధవారం చౌటప్పల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో మండల శాఖల మున్సిపాలిటీ గ్రామ శాఖల కమిటీల సమావేశమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాపోలు నరసింహాకి చౌటుప్పల్ మండలం తెలుగుదేశం పార్టీ కమిటీ వివరాలను వారికి అందజేశారు. సందర్భంగా ఎన్నికల పరిశీలకులు రాపోలు నరసింహ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఎన్నికల నిర్వహణలో భాగంగా చౌటప్పల మండల తెలుగుదేశం పార్టీ కేంద్రంలో బుధవారం కమిటీల వివరాలను అందజేసినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ఉద్భవించినటువంటి పార్టీ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక మహా వృక్షం లాంటిదని, అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను తయారు చేసే పార్టీగా గుర్తింపు పొందినదని అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నటువంటి ప్రతి కార్యకర్తకు గౌరవభావం, గుర్తింపు ఉంటుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని, తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు బలంగా ఉన్నారన్నారు. కష్టపడి పనిచేస్తే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ గుర్తింపు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎన్నికల ఇంచార్జ్ గుమ్మడి అంజిరెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్నికల పరిశీలికలు ఆకుల శంకరయ్య, మండల పార్టీ



ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మారగోని అశోక్ గౌడ్, ఎడ్ల రాంరెడ్డి, కార్య నిర్వాహ కార్యదర్శి తడక కోటేష్, మండల ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణ తేజ, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు బోసి నరసింహ, గోశిక పాండు, తూర్పునూరు శ్రీనివాస్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవింద చారి, మండల రైతు విభాగ అధ్యక్షులు ముత్యాల పాపిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష్,

గ్రామ శాఖ అధ్యక్షులు సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, నూనె వెంకటేష్, భువనగిరి కుమార్, గుర్రం యాదగిరి, బుర్ర అయోధ్య, గుర్రం నరసింహ, తీగుళ్ల ఐలయ్య, కందగట్ల హరికృష్ణ, ఆకుల శంకరయ్య, గుర్రం కృష్ణయ్య, మంద ప్రభాకర్ రెడ్డి, అంతటి కృష్ణయ్య, భూతం యాదయ్య, కొయ్యడ స్వామి, ఎస్ లింగోటం నరసింహ, మునుగోడు మండలం నుండి బొడ్డుపల్లి సత్తయ్య, వీరమల్ల అశోక్, సైదులు, గట్టుప్పల్ మండలం నుండి ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

# సీబీఎస్ఈ ఫలితాల్లో అకాడమిక్ హైట్స్ పబ్లిక్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**పాఠశాల టాపర్ గా సుదీప 96.8% మార్కులు సాధించిన విద్యార్థి**

**విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు**

**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్, గ్రీన్ రిచ్ ఎవెన్యూ కాలనీ బడంగ్ పేట్ లోని అకడమిక్ హైట్స్ పబ్లిక్ విద్యాలయాల విద్యార్థులు సీబీఎస్ఈ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. అకడమిక్ హైట్స్ పబ్లిక్ పాఠశాలలో 10వ తరగతి, సంబంధించి 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ. పాఠశాలలలో ఉన్నత స్థాయిలో




విద్యార్థులకు నాణ్యమైన విద్యా విధానాన్ని అందిస్తు విద్యార్థులకు ప్రత్యేక విద్యా ను అందిస్తున్నామని తెలిపారు.పాఠశాల టాపర్గా సుదీప 96.8 %సాధించగా, పటువారి శ్రావ్య 92.3%, సాయి శాశ్విత 91.6%సాధించారన్నారు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని,విద్యార్థులను ఉపాధ్యాయులను చైర్మన్ తిరుపతి రెడ్డి డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి ,శివకుమార్ రెడ్డి ప్రిన్సిపల్ మాధవిరెడ్డి అభినందించారు.

# రహదారి పనులను వేగవంతం చేయాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను బుధవారం సంబంధిత శాఖల అధికారులతో రైతు కమిషన్ సభ్యులు కేవీ నరసింహారెడ్డి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ కొండారెడ్డి పల్లి గ్రామంలో జరుగుతున్న రెండు వరుసల రహదారి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పాలశీతలీకరణ నూతన భవనం నిర్మాణ పనులను, ప్రతి ఇంటికి కల్పిస్తున్న సోలార్ విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, గ్రామంలో సి.సి రోడ్ ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు, రహదారి వెంట వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా గ్రామంలో త్రాగు నీటి సరఫరా కు చర్యలు తీసుకోవాలని, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్ ల ఏర్పాటు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశిత సమయంలో గ్రామంలో అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.



అంతకుముందు కొండారెడ్డి పల్లి లో రైతు కమిషన్ సభ్యులు కేవీ నరసింహారెడ్డి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసులు, గ్రామ ప్రత్యేక అధికారి విజయ్ కుమార్, ఆర్ అండ్ బి అధికారులు దేశ్యా నాయక్, నాగలక్ష్మి, విద్యుత్ అధికారులు పాల్ రాజు, మిషన్ భగీరథ అధికారులు సుధాకర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాడుగులపల్లి లో ఘోర రోడ్డు ప్రమాదం

- చాపల వేటకు వెళుతుండగా బొలెరో వాహనం ఢీ
- ఒకరు మృతి, పలువురికి గాయాలు

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** చాపలు పట్టడానికి వెళుతున్న ట్రాక్టర్ ను బొలెరో వాహనం ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందిన ఘటన మాడుగులపల్లి మండలం కేంద్రంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పరిధిలోని దాచారం చెరువులో చేపలు పట్టడానికి రుద్రారం గ్రామానికి చెందిన గంధం వీరయ్య ట్రాక్టర్ పైన అదే గ్రామానికి చెందిన నల్లగంతుల రామయ్య, కుర్ర మాధవ్, కొండ నాగయ్య మరియు కొంతమంది వ్యక్తులు వెళుతున్న క్రమంలో బుధవారం ఉదయం సుమారుగా 6 గంటల సమయంలో మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ దగ్గరకు వచ్చేసరికి మిర్యాలగూడ నుండి హైదరాబాద్ వెళ్తున్న బొలెరో వాహనం అతివేగంగా వచ్చి ట్రాక్టర్ వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో ట్రాక్టర్ పై ప్రయాణిస్తున్న ట్రాక్టర్ ఓనర్ డ్రైవర్ అయినా వీరయ్య కు ట్రాక్టర్లు ఉన్న నల్లగుంట్ల రామయ్యకు






బలమైన గాయాలయ్యాయి.. దీంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో మండల ఎస్సై ఎస్ కృష్ణయ్య సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు.. అనంతరం క్షతగ్రతలను వైద్యం నిమిత్త నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నల్లగంతుల రామయ్య మృతి చెందాడు. మృతుని భార్య నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

# టీయూడబ్ల్యూజే 143 మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**క్రైమ్ మిర్రర్(మర్రిగూడ):-** టీయూడబ్ల్యూజే 143 నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ సూచనల మేరకు, మండలంలో నూతన కార్యవర్గాన్ని జిల్లా కార్యదర్శి, నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం నేతృత్వంలో, ఏకగ్రీవంగా పాత్రికేయులంతా కలిసి నూతన కమిటీని ఎన్నుకున్నారు.. మర్రిగూడ మండల నూతన అధ్యక్షులుగా వద్దే రమేష్ ఉపాధ్యక్షులుగా కొంపల్లి నాగరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గుణగంటి యాదయ్య గౌడ్, సంయుక్త కార్యదర్శిగా కుక్కల వెంకటేష్, సహాయ కార్యదర్శిగా ఏర్పుల శ్రీశైలం, కోశాధికారిగా ఎండి అబ్దుల్ రజాక్ ఎన్నికైనట్లు గురుపాదం తెలిపారు.. మర్రిగూడ మండలం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న నూతన కమిటీని, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గురుపాదం శాలువాలు కప్పి అభినందించారు.. జిల్లా కార్యదర్శిగా, నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికై, మొట్ట మొదటి సారి మర్రిగూడ మండలానికి వచ్చిన గాలెంక గురుపాదాన్ని మండల నూతన కార్యవర్గం శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.. తమపై నమ్మకంతో ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.. యూనియన్ బలోపేతానికి,



జర్నలిస్ట్ ల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారన్నారు..



# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి

**మద్దూర్, మే 14:-**మద్దూరు మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్ల చంద్రమౌళి కూతురు వివాహానికి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మద్దూర్ షా గార్డెన్లో వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వంచర్ల గోపాల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, మోమినాపురం బసప్ప, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, కొడంగల్ నియోజకవర్గం బీసీ సంఘం నాయకులు మన్నెం బసవరాజ్, దేవరకద్ర లక్ష్మీనారాయణ చారి, కమ్మరి శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు

- రాంగ్ రూట్ ప్రయాణం... ప్రమాదాకారం: ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్




**కోదాడ మే 14 ( క్రైమ్ మిర్రర్):** రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. కోదాడ పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ సమీపంలో వాహన చోదకులకు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు పలు వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులు నిబంధనలు పాటించాలని తెలిపారు. రాంగ్ రూట్ ప్రయాణాలు అసలు చేయవద్దని వాహన చోదకులకు సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పవన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బైకులకు సైలెన్సర్లు తీసేసి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట సిబ్బంది ఆటో డ్రైవర్ తదితరులు పాల్గొన్నారు



# మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ని కలిసిన కాంగ్రెస్ నేతలు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ను బుధవారం హైదరాబాదులో వారి నివాసంలో కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ లు బృంగి ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్మల శ్రీకాంత్ రెడ్డి, మైనారిటీ నాయకులు మాజీ కౌన్సిలర్ శానవాజ్ ఖాన్, నాయకులు దామోదర్ రెడ్డి తదితరులు కలిశారు.

# శిశు సంక్షేమం కోసం ఉయ్యాల కార్యక్రమం..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** శిశువుల సంరక్షణ కోసం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉయ్యాల ఏర్పాటు చేసి పిల్లలను కాపాడే కార్యక్రమం చేపట్టింది ప్రభుత్వం..ఈ సందర్భంగా మర్రిగూడ ఏరియా ఆసుపత్రిలో, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉయ్యాలను ఏర్పాటు చేశారు అధికారులు.. అప్పుడే పుట్టిన శిశువులను సంరక్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు అభినందిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళ శిశు సంక్షేమ అధికారులు ఊయల/ క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఇటీవల కాలంలో తల్లిదండ్రులు తమకు భారంగా భావించిన శిశువులను, అనారోగ్యంతో జన్మించిన శిశువులను, ఇతర కారణాలతో, సమాజానికి భయపడి, మరి కొంతమంది తమకు జన్మించిన శిశువులను చెట్ల పొదల్లో, మురికి కాలువల్లో, వదిలేసి చేతులు దులుపుకుంటున్నారని, అలా వదిలి వెయ్యబడ్డ చాలామంది పిల్లల ప్రాణాలు పోయాయని, ఇలాంటి పరిస్థితులను గుర్తించి ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అధికారులు అన్నారు.. కేంద్ర ప్రభుత్వం మిషన్ వాత్సల్య పథకం కింద, దేశంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉయ్యాలను ఏర్పాటు చేసి, తల్లిదండ్రులకు భారంగా భావించిన శిశువులను సంరక్షించేందుకు నిర్ణయం తీసుకుంది.. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సక్కుబాయి, సూపర్వైజర్ యశోద, మర్రిగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శంకర్ నాయక్, బాలల సంక్షేమ సమితి సభ్యుడు ఈద భాస్కర్, డాక్టర్ షాలిని, ఆర్ తేజస్విని, ఎన్.రేవతి, బాలల పరిరక్షణ విభాగం నల్గొండ సోషల్ వర్కర్ ఐ.రాము, అంగన్వాడీ టీచర్లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు..




# ఆర్ఎస్ఎస్ అంటే దేశభక్తులను తయారు చేసే పరిశ్రమ

- దేశభక్తులు, జాతీయవాదులే కాంగ్రెస్ టార్గెట్..?
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యమ్..

**పెగడపెల్లి:** ఆదివాసీలకు దళితులకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమని గాంధీని చంపిన గాడ్సే మార్గంలోనే ఆర్ఎస్ఎస్ పయనిస్తుందని మంచిర్యాల జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలు కోట్లాది దేశభక్తుల,జాతీయవాదుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని వాటిని వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. పెగడపెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అనేది దేశభక్తులను తయారు చేసే ఒక గొప్ప పరిశ్రమ అని అలాంటి సంస్థపై నీచాతి నీచంగా ఆరోపణలు చేయడం సూర్యుడు పై ఉమ్మేయడం లాంటిదేనని అన్నారు. గనుల కోసం బిజెపి అడవిని లూటీ చేస్తుంది అనడంలో వాస్తవం లేదని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల్లో ఉన్న చెట్లను నరికి అమ్ముకొని సొమ్ము చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందని అన్నారు. నెహ్రూ ఏ రోజు కూడా దేశం కోసం పనిచేయలేదని పనిచేసేవాడైతే భారత భూభాగాన్ని పాకిస్తాన్ చైనాలకు అప్పనంగా ఇచ్చేవారు కాదని అన్నారు. అంబేద్కర్ని అడుగడుగునా అవమానపరిచిన కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ పేరును ఉచ్చరించే నైతిక హక్కు లేదన్నారు. నూటికి నూరు శాతం అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని అంశాలను తూ.చ తప్పకుండా పాటిస్తూ నరేంద్ర మోడీ భారత దేశ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని అది జీర్ణించుకోలేక బిజెపిపై కాంగ్రెస్ నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారని అన్నారు.గతంలో 60 ఏళ్లు ఏకచత్రాధిపత్యంగ దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆదివాసుల గురించి ఏనాడు పట్టించుకోలేదని కనీస



మౌలిక సదుపాయాలు సమకూర్చలేదని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాకనే అంత్యోదయ అనే మూల సిద్ధాంతాన్ని ఆచరించి దేశంలోని 18 వేల ఆదివాసి గ్రామాలకు కనీస నిా క ్ ంా ్ య ల ా ై న రోడ్లు,తాగునీరు,విద్యుత్ వంటి సదుపాయాలు ఏ ం ్ ు ం ్ చి ం ద ్ ని అన్నారు.మంత్రి సీతక్క నక్సలైట్ ఉద్యమంలో పని చేసినప్పుడు ఏ ఏ ఆదివాస గ్రామాలు తిరిగారో అక్కడ కనీస వసతులకు నోచుకోలేని ఆయా గ్రామాల్లో ఇప్పుడు ఎల్ఈడి వెలుగులతో ఆయా తండాలు, గ్రామాలు తులతూగుతున్నాయన్న విషయాన్ని తెలుసుకోవాలని అన్నారు.ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదివాసి వనవాస కళ్యాణం పేరిట దేశంలోని ఆదివాసి తండాల్లో,గ్రామాల్లో స్వచ్ఛందంగా సౌకర్యాలు అయిన తాగున్నీరు, రోడ్లు, విద్యుత్,అక్షరాస్యత లాంటివి కల్పించి ఆదివాసి ప్రజల్లో చైతన్యం నింపుతున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ అని తెలుసుకోవాలని అన్నారు. ఇందిరాగాంధీ హయాంలో 2500 మంది సిక్కులను చంపితే రాజీవ్ గాంధీ హయాంలో 5000 మంది పైచిలుకు తమిళులను చంపితే రాజీవ్ గాంధీ ఇందిరాగాంధీ సీతక్కకు దేశభక్తులుగా కనిపిస్తున్నారు కానీ ఒక్క గాంధీని చంపిన గాడ్సే మాత్రం దేశద్రోహిగా కనిపించడం విడ్డూరంగా ఉందని ఏద్దేవాచేశారు.

# ఏఎన్ఎం ను సస్పెండ్ చెయ్యండి..

**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):-** చింతపల్లి మండల పరిధిలోని విటినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలేపల్లి రామ్నగర్ పల్లె దావఖాన పరిధి ఏఎన్ఎంను సస్పెండ్ చేయాలని, బుధవారం గ్రామస్థులు కలిసి డాక్టర్ వంశీకృష్ణకు వినతిపత్రం అందచేశారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, పోలేపల్లి రాంనగర్ లో గత ఏడు సంవత్సరాలుగా, ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న విజయ లక్ష్మి, సరిగ్గా విధులకు హాజరు కాకుండా గర్భిణీలకు, బాలింతలకు, మెరుగైన వైద్య సేవలు అందించకుండా గ్రామాలలోని వృద్ధులకు బీపి, షుగర్, టెస్ట్ లు, మందులు అందించకుండా, ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.. దూర ప్రాంతాలలో, తాండాలలో చిన్న పిల్లలకు వ్యాక్సిన్ వేయడానికి వెళ్లకుండా, పల్లె దవాఖానకు రండి వేస్తానని, నెలలో రెండు సార్లు పల్లె దవాఖానకు పిలిపించుకొని, అది కూడా ఆమె చెప్పిన సమయంలో రాలేకపోతే వ్యాక్సిన్ వేయకుండా వెళ్లిపోతుందన్నారు.. ఇదేంటని ప్రశ్నించిన వారిపై దుర్భశాలడుతూ, వారిపై వితండవాదం చేస్తుందన్నారు.. ఇట్టి విషయంపై పలుమార్లు గ్రామస్థుల పిర్యాదు మేరకు, పలు వార్త పత్రికలలో కథనాలు వచ్చినా, జిల్లా వైద్యాధికారులు మెమోలకే పరిమితం చేసినప్పటికి, తన తీరు మార్చుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.. పోలెపల్లి పల్లె ధవఖాన పరిధిలోని, తక్కెళ్లపల్లి, బోటిమీది తండా, పాలెం తండా, ఎర్ర మట్టి తండా, చౌళా తండా, పోలేపల్లి, రోటి గడ్డతండా, గ్రామస్థులు కలిసి, సుమారు వంద మందితో సంతకాలు చేయించి, ఏఎన్ఎంను విధుల నుండి తొలగించాలని వైద్య అధికారికి



వినతిపత్రం అందజేశారు... ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి, ఏఎన్ఎంపై చర్యలు తీసుకొని, గ్రామస్థులకు న్యాయం చేయాలని, అలాగే పల్లె దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందేలా, నూతన ఏఎన్ఎంను ఒక ఎంబిబిఎస్ డాక్టర్ ని సమాకూర్చాలని, వినతిపత్రంలో కోరారు. లేనియెడల ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందచేసిన వారిలో ముద్దం శేఖర్ గౌడ్, తిరుపతి, శంకర్, సతీష్, వెంకటేష్, తదితరులు ఉన్నారు..

# వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర్, మే 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని చెందిన భూపని సంజీవ- చేన్నమ్మ దంపతుల కుమారుడు మల్లేష్- అర్చన( పూజ) నూతన దంపతుల వివాహం శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, సుర్వి దయాకర్ గౌడ్, భూపని బలరాం, నరసింహ, ఈసం శివకుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.





## మహ్మదాబాద్ టిడిపి గ్రామశాఖ నూతన కమిటీ ఎన్నిక

**సంస్థాన్ నారాయణపూర్,మే 14(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల మహ్మదాబాద్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల కమిటీ పరిశీలకులుగా భువనగిరి పార్లమెంట్ ఎలక్షన్ కమిటీ పరిశీలకులు,శ్రీ గుమ్మడి అంజిరెడ్డి, భువనగిరి పార్లమెంట్ కమిటీ నెంబర్లు శ్రీపతి రామ్ రెడ్డి , కొలను వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కుందారపు యాదయ్య , మాజీ తెలుగు రైతు అధ్యక్షులు సామరామరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.ద

## సమ్మక్క సారక్క సొసైటీకి ఇసుక క్వారీ కేటాయించాలి




**క్రైమ్ మిర్రర్,మంగపేట:** అర్హత లేని మాక్స్ సోసైటీకి అధికారులు ఇచ్చిన ఇసుక క్వారీ నిర్వహణ బాధ్యతలను వెంటనే రద్దు చేసి అర్హత కలిగిన పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టర్ సహకార సంఘానికి బాధ్యతలు కేటాయించాలని కోరుతూ ఏటూరు నాగారం ఐటీడిఏ పీఓకి బుధవారం సొసైటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. మండలంలోని వాడగూడెం పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టీ ఇసుక సోసైటీ సంఘానికి పిసా గ్రామ సభలో అడిట్ లేదనే కారణం చూపించి 25 మంది ఉన్న మ్యాక్ సోసైటీకి గ్రామానికి వచ్చిన రెండు ఇసుక రీచ్ లను అర్హత లేని మ్యాక్ సోసైటీకి అధికారులు ఆమోదం తెలిపారని వారు అన్నారు.అర్హత లేని మ్యాక్ సోసైటీకి ఇచ్చిన రెండు రీచ్ లను రద్దు చేసి మరల పిసా గ్రామ సభను నిర్వహించి పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టీ ఇసుక సోసైటీకి క్వారీ కేటాయించాలని వినతి పత్రంలో కోరారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్

**సంస్థాన్ నారాయణపూర్,మే 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం జనగాం గ్రామానికి చెందిన చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు సోదరుడు లోడే రాజు వివాహ వేడుక ఎంబాయి గ్రామానికి చెందిన మనీషా తో హైదరాబాదు యం. ఈ.రెడ్డి గార్డెన్ లో జరిగింది.ఇట్టి వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి నరేష్ గౌడ్, పొలగోని వెంకటేశం, మహమ్మద్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ జిల్లా కార్యదర్శిగా నరేందర్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియు డబ్ల్యూజె) అనుబంధ ప్రెస్ క్లబ్ జిల్లా కార్యదర్శిగా చిట్యాల మున్సిపాలిటీకి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పెద్ది నరేందర్ నియామకమయ్యారు. జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి బుదవారం నియామక ఉత్తర్వులను జారీ చేశారు. జిల్లా జర్నలిస్టులకు, జిల్లా కమిటీకి ఇతోధిక సేవలను అందించాలని ఈ సందర్భంగా నరేందర్ కు ఆయన సూచించారు. జిల్లా యూనియన్ ఆదేశానుసారం తాను పని చేస్తానని, నా దృష్టికి వచ్చిన పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నరేందర్ పేర్కొన్నారు.టీయుడబ్ల్యూజే అనుబంధ ప్రెస్ క్లబ్ జిల్లా కార్యదర్శిగా నియామకమైన పెద్ది నరేందర్ ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శాలువాకప్పి అభినందనలు తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ళ బయన్న, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు



మెండే వెంకన్న, పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్ నాయకులు ఏళ్ల వెంకన్న, జక్కలి మహేష్, కూనూరు మధు, సూరేపల్లి సూర్యనారాయణ, అమరోజు వెంకన్న, మెహర్ బాబ, జిట్ట మల్లేష్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## సిఐ కరుణాకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపిజే బృందం



**ఖమ్మం మే 14( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ ని, ఎంపిజే (మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్) జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్ తన నాయకులతో మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి, అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి సయ్యద్ రఫీ, సభ్యులు ఖలీల్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయానికి లక్ష రూపాయల విరాళం అందజేసిన మాజీ ఎంపీటీసీ నగేష్‌యాదవ్


**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని మాజీ ఎంపీటీసీ నగేష్‌యాదవ్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ గౌలిదొడ్డి గ్రామం కేశవనగర్ కాలనీ ఎల్లయ్య దేవాలయ కమిటీ సభ్యులకు లక్ష రూపాయల విరాళాన్ని ఆయన బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవాన్ని నమ్ముకొవాలన్నారు. గౌలిదొడ్డిలోని ఎల్లమ్మ చారిత్రాత్మకమంగా ఉంటూ భక్తులు కోరిన కోరికలు తీరుస్తుందన్నారు. దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు.



## ప్రజా సమస్యలు తీర్చడంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముందుంటారు

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు ఎన్.ధనుంజయ్ ప్రేమ్ గౌడ్**





**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజా సమస్యలను తీర్చడంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముందుంటారని అందుకే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుస్తూ వస్తున్నారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ్ సీనియర్ నాయకులు ప్రేమ్ గౌడ్ అన్నారు. సమస్యలు పట్టించుకోని నిధి ప్రజలు నాలుగుసార్లు గెలిపించరూ అని గ్రహించాలన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌కి దాదాపు నాలుగు కోట్ల రూపాయల పలు అభివృద్ధి పనుల కోసం వర్కులు సాంక్షన్ చేయించడం జరిగిందన్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులు ముందు మీ ఇంటి పరిసరాల్లో ఉన్న సమస్యలను పట్టించుకుంటే దాని తర్వాత మిగతా బస్తీ సమస్యల గురించి మాట్లాడితే బాగుంటుందన్నారు. రాజకీయం ఎవరైనా చేయవచ్చును ఈ రోజు పదవి వచ్చింది కాబట్టి చిన్న సమస్యలకు కూడా ఎమ్మెల్యేని విమర్శిస్తే మీకు ఒరిగేది ఏమి ఉండదన్నారు. మీ అధిష్టానం మెప్పుకోసం ఎమ్మెల్యే గురించి మాట్లాడితే మీరు లీడర్ కాలేరు ముందు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఆలోచన చేయాలన్నారు. అంతేకానీ అయినా ఈ సమస్యలన్నీ ఎమ్మెల్యే వీడిన తర్వాతనే మీకు గుర్తుకు వచ్చాయా అంతకు ముందు మీలో ఎవరూ కూడా ఒక్క సమస్య గురించి మాట్లాడిన వారు కాదు కదా అని అన్నారు.

# అల్కాపూర్‌లో బీఆర్ఎస్ నాయకుల గుడ్ మార్నింగ్ మణికొండ

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్ నెంబర్ 4 స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సెక్టార్ వన్ డి బ్లాక్ రోడ్ నెంబర్ 4లో పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నిర్మించవలసిన రోడ్డు పక్కన చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయన్నారు. అల్కాపూర్ టౌన్‌షిప్ నుంచి నార్సింగి రోడ్డు, సాయిగౌతమ కాలనీ మీదుగా పుప్పాలగూడ రోడ్డు చాలా కాలం నుంచి అందుబాటులోకి రాని కారణంగా అల్కాపూర్ టౌన్‌షిప్ నుంచి వచ్చే ట్రాఫిక్‌కు సరైన రోడ్డు మార్గం లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర డిఫెన్స్ డిపార్ట్‌మెంట్ తోటి, హెచ్ఆర్‌డిసిఎల్ ద్వారా ఈ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. వీధి కుక్కల బెడద స్థానికంగా ఎక్కువగా ఉందన్నారు. ఇప్పటికే పలుమార్లు మణికొండ బీఆబర్ఎస్ పార్టీ మున్సిపల్ కమీషనర్ దృష్టికి ఈ సమస్య గురించి తేవడం జరిగిందన్నారు. అంతేకాదు వీధి కుక్కల సంరక్షణ కోసం వాటికి షెల్టర్ హోమ్స్ నిర్మించాలని కోరామన్నారు. ఒక పక్క ప్రభుత్వ ఖాళీ స్థలాలు అన్యాక్రాంతమై పోతుంటే రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వ ఖాళీ స్థలాలను ప్రజా ఉపయోగాలకు వాడకుండా చోద్యం



చూస్తున్నారన్నారు. అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్‌చేస్తున్నారన్నారు. అల్కాపూర్ టౌన్‌షిప్ వాసులు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న విషయాన్ని హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అధికారుల దృష్టికి తేవడం ద్వారా వారు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీద నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, సంఘం శ్రీకాంత్, భానుచందర్, ఆరిఫ్ మహమ్మద్, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరీఫ్, సుమనళిని, చెరుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కర శోభ..!!

- అధిక సంఖ్యలో పాల్గొననున్న భక్తులు
- ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు
- 790 ప్రత్యేక బస్సులు నడుపుతున్న ఆర్టీసీ
- భక్తుల రద్దీతో దర్శనానికి మూడు నుండి ఐదు గంటలు పట్టే అవకాశం





**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** నేటి నుంచి కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పుష్కరాలకు వచ్చే భక్తులు కు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు, నేటి నుంచి 26 వరకు జరిగే కాళేశ్వరం పుష్కరాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, రోజుకు లక్షా నుంచి లక్షల వరకు భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా. దక్షిణ భారతదేశంలో ఒక్క కాళేశ్వరంలోనే సరస్వతి పుష్కరాలు జరుగుతున్నాయి. ఇవి చాలా ప్రత్యేకం అని పెద్దలు చెబుతున్నారు. దీంతో తెలంగాణ, ఏపీ నుంచే కాకుండా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ప్రతిరోజూ దాదాపు లక్ష నుంచి లక్షన్నర మంది వరకు భక్తులు వస్తారని అధికారులు భావిస్తున్నారు. అందుకు తగ్గట్టు.. ఏర్పాట్లు చేశారు. నది ఒడ్డున 10 అడుగుల సరస్వతి విగ్రహం, అరచేతుల్లో తాళపత్ర గ్రంథాల నిర్మాణం ఈ పుష్కరాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని చెబుతున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే పానవట్టంపై రెండు శివలింగాలు (కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి) ఉన్న పుణ్యక్షేత్రం కాళేశ్వరం ఒక్కటే. ఈ రెండు లింగాలకు నిత్యం అభిషేకించిన నీరు.. గోదావరి, ప్రాణహిత నదుల సంగమ స్థానంలో కలుస్తుండటంతో.. ఇక్కడి సరస్వతి నదిని అంతర్వాహినిగా పిలుస్తుంటారని పూజారులు చెబుతున్నారు. సరస్వతీ నది పుష్కరాలకు హైదరాబాద్ నగరం నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. బుధవారం నుంచి జేబీఎస్, ఎంజీబీఎస్?ల నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అంతేగాక 40 మంది ప్రయాణికులుంటే ఆ కాలనీకే బస్సు పంపిస్తామన్నామని అధికారులు తెలిపారు.







# పారిశుధ్య పనులను పరిశీలించిన కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** పారిశుధ్య పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కార్పొరేషన్ పరిధిలో ఉదయం 6 గంటలకు 17వ డివిజన్‌లోని ప్రశాంత్‌నగర్ కాలనీలో అండర్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. బండ్లగూడ జాగీరులో సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఆపరేటర్స్‌తో మేకనైస్డ్ అండర్ డ్రైనేజీ క్లీనింగ్ మాత్రమే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు సురేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**గుండాల క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని తుర్కల షాపురం గ్రామంలో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన నీరటి. సీమన్ అనారోగ్యంతో మృతి చెందగా గ్రామస్తుల సహకారంతో మృతుని కుటుంబానికి 13,000 రూపాయలను గుండాల మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర మహేందర్ రెడ్డి 5000 రూపాయలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చేతుల మీదుగా ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల బిక్షమయ్య, మాజీ ఎంపిటిసి కొర్న నరేష్ బోనశి కొండయ్య, పొన్నగాని సమ్మయ్య, వంగూరి అనిల్, పురుగుల మచ్చ గిరి, కునగళ్ళ నర్సయ్య, కూనగల్ల ఎల్లయ్య,సందీప్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్‌కు ఇబ్బందిగా కాంగ్రెస్ నాయకుల కటౌట్లు అధికారులకు కనిపించడం లేదా..?

- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ

**గండిపేట్(క్రైం మిర్రర్):** ట్రాఫిక్‌కి ఇబ్బంది కలుగజేసి దుర్గ నగర్ సర్వీస్ రోడ్డునే ఆక్రమించి కటౌట్లు వేస్తే అధికారులకు కనబబడం లేదా అని ట్రాఫిక్ నిబంధనలు వీళ్లకు వర్తించవా అని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ ప్రశ్నించారు. రోడ్డు పక్కన వెహికల్ ఆపితే చాలు ఛాలన్‌లు వేసే ట్రాఫిక్ అధికారులు మరి అధికార పార్టీ వారు రోడ్డునే ఆక్రమించుకోని కటౌట్లు వేస్తే చూసి చూడనట్లు ఉంటారా అదే వేరే పార్టీకి సంబంధించిన బ్యానర్లు గానీ కటౌట్లు గానీ ఒక్క రోజులోనే తొలగించే అధికారులు మరి కాంగ్రెస్ పార్టీవి నిలువెత్తు కటౌట్లు రోడ్డుని ఆక్రమించి వేస్తే వారికి నిబంధనలు వర్తించవా అన్నారు. ఇతర పార్టీలవి తొలగించినట్లే అధికార పార్టీవి కూడా తొలగించి మీ వృత్తి ధర్మాన్ని ప్రదర్శించాలని అధికారులను కోరారు.

# విలేజ్ పోలీస్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

- గ్రామ పోలీసు అధికారులను అభినందించి రివార్డ్ అందజేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తూ, సత్వర న్యాయం జరిగేలా గ్రామ పోలీసు అధికారులు పని చేయాలన్నారు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్. జిల్లా పోలీసు కార్యాలయం నుంచి పోలీసు అధికారులతో నిర్వహించిన జూమ్ మీటింగ్ సమావేశంలో మాట్లాడుతూ, గ్రామ పోలీసు అధికారుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రతి రోజు వారికి కేటాయించిన గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకమవుతూ, వారి సమస్యల పట్ల పై అధికారులకు తెలియజేస్తూ, సత్వర పరిష్కార దిశగా కృషి చేయాలనీ ఎస్పీ అన్నారు. ప్రజలకు, పోలీసులకు మధ్య తత్సంబంధాలా ఏర్పాటు ద్వారా, నేర నియంత్రణ సాధ్యం అవుతుందన్నారు.. ఇందుకు గాను గ్రామాల్లోకి కొత్తగా వచ్చే అనుమానితుల యొక్క సమాచారం ఎప్పటికప్పుడు, గ్రామ ప్రజలతో సమాచారాన్ని సేకరించి, అప్పుడే గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడానికి ఉపయోగపడతాయన్నారు.. ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తూ, ప్రజలతోమమేకమవుతూ, ప్రజలకు సైబర్ నేరాలు, అక్రమ బెట్టింగ్, గేమింగ్ యాప్స్, వల్ల కలిగే అనర్థాలపై, గ్రామాలలో దొంగతనాలు జరగకుండా, ప్రజల్లో అవగాహన కల్పించడం, రోడ్డు ప్రమాదాలు, యువత చెడు వ్యసనాలు, డ్రగ్స్ కి అలవాటు పడకుండా, వాటి ద్వారా జరిగే అనర్థాలపై అవగాహన, నేర నియంత్రణ, ఇతర అంశాల మీద అవగాహన కల్పించినందుకుగాను, జిల్లా పోలీసు కార్యాలయంలో ఏడుగురు గ్రామ పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించి రివార్డ్ అందజేశారు..



# విధుల్లో చేరిన కొద్ది కాలంలోనే రివార్డ్ అందుకున్న కానిస్టేబుల్ గీత..

- జిల్లా ఎస్పీ చేతుల మీదుగా రివార్డ్ అందుకున్న మర్రిగూడ కానిస్టేబుల్..
- అభినందించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి.

**క్రైమ్ మిర్రర్ (మర్రిగూడ):-** ఉత్తమ గ్రామ పోలీసు అధికారిగా తొడిమె గీత ఎంపికయ్యారు.. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా బుధవారం, ఎస్పీ కార్యాలయంలో ఆమె రివార్డ్ అందుకున్నారు.. జిల్లాలోని పెద్దవూర మండలం, చాలకుర్తి గ్రామానికి చెందిన తొడిమె గీత, 2024 సంవత్సరంలో కానిస్టేబుల్ గా ఉద్యోగం సంపాదించారు.. మొదటి పోస్టింగ్ లోనే ఆమె మర్రిగూడ పోలీస్ స్టేషన్ నందు విధుల్లో చేరారు. ఉద్యోగం పొందిన సంవత్సర కాలంలోనే, గీత ఉత్తమ ప్రతిభ కనబరచటంతో, జిల్లా ఎస్పీ గీతను అభినందించారు.. గీత దామరభీమనపల్లి గ్రామ పోలీస్ గా ఉన్నారు.. ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా, ఎస్పీ కార్యాలయంలో రివార్డును అందుకున్న గీతను మండల ప్రజలు అభినందించారు.. తన పోలీస్ స్టేషన్ పరిధిలో పని చేస్తున్న గీతకు, ఎస్పీ చేతుల మీదుగా రివార్డ్ అందుకోవటం సంతోషకరంగా ఉందని నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి అన్నారు.. భవిష్యత్తులో మంచి పేరు తెచ్చుకుంటూ, ప్రజలకు సేవలు అందించాలన్నారు.. పోలీస్ డిపార్ట్మెంట్ లో నిజాయితీకి, పడిన కష్టానికి ప్రతిఫలం తప్పకుండా



ఉంటుందని వారన్నారు.. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ, ఉద్యోగం వచ్చిన మొదట్లోనే రివార్డు రావటం తనకు సంతోషకరంగా ఉందని, ఈ రివార్డును తన మొదటి విజయంగా భావిస్తున్నానని, తన శ్రమను గుర్తించిన జిల్లా ఎస్పీకి, తనకు సలహాలు సూచనలు ఇచ్చి వెన్నంటే ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ కి, ఎస్ఐ కి గీత కృతజ్ఞతలు తెలిపారు..

# డాలర్ హిల్స్ కాలనీ పార్కును పరిశీలించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండలోని డాలర్ హిల్స్‌లో కబ్జాకు గురైన పార్కును హైడ్రా కమీషనర్ రంగనాథ్ బుధవారం పరిశీలించారు. డాలర్ హిల్స్ లేఅవుట్ మొత్తం 30 ఎకరాల్లో ఉందని పార్క్ స్థలంతో పాటు రోడ్ల స్థలాన్ని కూడా రియల్ ఎస్టేట్ సంస్థ కబ్జా చేసిందని కాలనీ వాసులు హైడ్రా కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. గత మూడేళ్లుగా హెచ్ఎండిఏ కమీషనర్‌కు, మణికొండ మున్సిపల్ కార్యాలయ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. హైడ్రా కమీషనర్‌కు ఫిర్యాదు ఇచ్చిన 15 రోజులకే స్పందించడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేస్తామని హైడ్రా కమీషనర్ హామీ ఇచ్చారని కాలనీ వాసులు తెలిపారు. అనుమతులు లేకుండా పార్కులో బ్లాస్టింగ్ చేస్తున్న వారిని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. పర్మిషన్ లేకుండా మీరు బ్లాస్టింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం నిర్మాణదారులు మాట్లాడుతూ...2001 లో డాలర్ హిల్స్ లే అవుట్ క్యాన్సిల్ అయింది అని గుర్తు చేశారు.ఐదు సంవత్సరాల



తరువాత 2006లో 9.12 ఎకరాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. తాము ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదని వివరించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇరు వర్గాల మధ్య ఉన్న డాక్యుమెంట్స్ పరిశీలించి, మీటింగ్ ఏర్పాటు చేసి అనంతరం సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# నకిలీ మద్యాన్ని విక్రయిస్తున్న ముఠా అరెస్టు

- 72 కల్తీ మద్యం బాటిళ్ల పట్టివేత
- మద్యం, కారు విలువ రూ.20 లక్షలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** నకిలీ మద్యాన్ని విక్రయిస్తున్న ముఠాను శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కారు సీజ్ చేయడంతో పాటు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 72 కల్తీ మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫంక్షన్‌హాల్స్‌లో జరుగుతున్న ఫంక్షన్స్, నివాస గృహాల్లోను, ఇతర పార్టీలు జరుగుతున్నాయనే సమాచారం తెలుస్తే చాలు ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన ఖరీదైన మద్యం బాటిళ్లు ఉన్నాయి మద్యం దుకాణాల్లో లభించే మద్యం బాటిల్స్ ధరలపై రూ.500 నుంచి రూ.1000 తగ్గింపు ధరలకు వస్తాయని నమ్మబలికి ఢిల్లీ లేబుల్స్ బాటిళ్లలో కల్తీ మద్యం, తక్కువ ధర మద్యం బాటిళ్ల మద్యాన్ని మిక్సింగ్‌చేసి సొమ్ము చేసుకుంటున్న ముఠాను పట్టుకున్నామన్నారు. ఢిల్లీకి చెందిన 72 బ్లాక్ లెబుల్ మద్యం బాటిళ్లను, కారును స్వాధీనం చేసుకోన్నామన్నారు. రాజేంద్రనగర్ కాటేదాన్ ప్రాంతంలో జరుగుతున్న ఒక ఫంక్షన్‌హాల్‌కు ఒక ముఠా మద్యాన్ని సరఫరా చేస్తామని కుదుర్చుకున్న ఒప్పంద మేరకు కారులో నాలుగు కాటన్లలో మద్యం బాటిళ్లను తరలిస్తున్న సమయంలో శంషాబాద్ డీటీఎఫ్ సీఐ ప్రవీణ్‌కుమార్ సిబ్బంది కలిసి పట్టుకున్నారన్నారు. 72 మద్యం బాటిళ్లు (54 లీటర్లు), కారును, రెండు సెల్ ఫోన్లు, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. పట్టుకున్న బ్లాక్ లెబుల్ మద్యాన్ని పరిశీలించినప్పుడు అది ప్యూరియస్ లిక్కర్‌గా ఉందని గుర్తించారు. పట్టుకున్న మద్యం, కారు విలువ కలిపి రూ.20 లక్షలుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. తక్కువ ధరలకు మద్యం వస్తుందని సేవిస్తే ప్రాణాలకు హాని జరుగుతుందని శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ కృష్ణప్రియ అన్నారు. ఇలాంటి మద్యాన్ని ఎవ్వరు కొనుగోలు చేయవద్దని, కేసుల పాలు కాకూడదని విజ్ఞప్తి చేశారు. మద్యాన్ని పట్టుకున్న డీటీఎఫ్ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై జి.శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది పారుకోద్దీన్ గణేష్, నెహ్రూ, సాయిశంకర్‌లు ఉన్నారు. నకిలీ మద్యాన్ని పట్టుకున్న డీటీఎఫ్ టీమ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, డిప్యూటీ కమీషనర్ పి.ధశరథ్, ఎక్సైజ్ సూపరిండెంట్ కృష్ణప్రియలు అభినందించారు..



## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్" ను ప్రారంభించిన చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : బుధవారం శంకర్ పల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు వ్యవస్థాపకతను కొనసాగించాలని మరియు ఆర్థిక స్వావలంబన సాధించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులు పది కాలాల పాటు ఉండేలా నాణ్యతతో చేపట్టాలి

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**-రఘునాథపాలెం మండలం చింతగుర్తిలో రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి): అభివృద్ధి పనులు పది కాలాలపాటు ఉండేలా నాణ్యతతో చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామం ఎస్సి కాలనీలో సిఆర్ఆర్ (ఎస్సిపి) నిధులు 40 లక్షల అంచనా విలువతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు డ్రైన్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రఘునాథపాలెం మండలంలో అభివృద్ధి పనులను క్రమపద్ధతిలో చేపట్టామని తెలిపారు.సీసీ రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులను వర్షాకాలం లోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని ప్రస్తుతం చేసే పనులు పది కాలాలపాటు ఉండేలా నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు.మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకోవాలని పారిశుధ్యం పాటిస్తేనే మన ఆరోగ్యం బాగా ఉంటుందని అన్నారు. రైతులు పంట మార్పిడి విధానం అమలు చేయాలని ఆయిల్ పామ్ వంటి లాభ సాటి పంటలు సాగు చేయాలని తెలిపారు.విద్య వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపట్టిందని మంత్రి తెలిపారు. రఘునాథ పాలెం మండలంలో వైద్య కళాశాల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని ఆదర్శ మండలంగా దీనిని అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు పకడ్బందీగా చేపట్టామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఎఎంసి చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మే 17 న జరగబోయే కార్పొరేషన్ కార్యాలయ ముట్టడి కార్యక్రమన్ని జయప్రదం చేయండి

**-వై విక్రమ్ ఎం ఏ జబ్బార్**



ఖమ్మం ( క్రైమ్ మిర్రర్) : ఖమ్మం వన్ టౌన్ ప్రాంతం 39వ మేదరు బజార్ సెంటర్లో లో సిపిఎం పార్టీ 39వ శాఖ బాధ్యులు సిపిఎం పార్టీ ఖమ్మం నగర కమిటీ సభ్యులు కూరపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మే 17న శనివారం జరగబోయే కార్యక్రమం గోడపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ ఖమ్మం నగర డివిజన్ సెక్రెటరీ వై విక్రం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జబ్బార్ పాల్గొనడం జరిగింది. ముట్టడి కార్యక్రమాన్ని భారీ ఎత్తున జన సమీకరణతో జయప్రదం చేయాల్సిన అవసరం ఉంది అని చెప్పడం జరిగింది. నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడే సిపిఎం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది. అదేవిధంగా మరో ముఖ్య అతిథి సిపిఎం పార్టీ వన్ టౌన్ సెక్రటరీ నాగులు మీరా మాట్లాడుతూ మే 17 జరిగే కార్పొరేషన్ ముట్టడికి కార్యక్రమానికి వన్ టౌన్ ప్రాంతం నుంచి 500 మంది తగ్గకుండా జన సమీకరణ చేస్తున్నామని చెప్పారు ప్రజలు కూడా భారీ ఎత్తున రావాల్సిన అవసరం ఉందని కూడా చెప్పారు.. ఈ కార్యక్రమంలో మహిళ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు %ంౖ% బేగం మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాగా%శీ% ఆజిత సిపిఎం పార్టీ వన్ టౌన్ మండల కమిటీ సభ్యులు దాసరి నాగేశ్వరరావు పుట్టా రవి ఉమ్మినేని రాంబాబు పార్టీ యువజన నాయకులు రావులపాటి నాగరాజు కూరపాటి సతీష్ రెహమాన్ రవి కృపాకర్ పిల్లల మారి వెంకటేశ్వర్లు ఉపేందర్ కాసిం బాయ్ తదితరులు పాల్గొన్నారు..

## వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి...

**-జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు కే. శివకుమార్**




చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ నందు ఈనెల15వ తేది గురువారం నుండి ఉచిత వేసవి శిక్షణ శిబిరము పాఠశాలలో నిర్వహించబడుతుందని ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు కే. శివకుమార్ బుధవారం పత్రికకు ఇచ్చిన ప్రకటన ద్వారా కోరారు. పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రతిరోజు ఉదయము 8గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ వేసవి శిక్షణ శిబిరం నందు క్యారమ్స్, చెస్ ఇతర ఇండోర్ గేమ్స్, యోగా, స్పోకెన్ ఇంగ్లీష్ లతో పాటు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పించబడుతుందని తెలిపారు. 6 నుండి 9వ తరగతి వరకు పూర్తి చేసిన విద్యార్థులు ఎవరైనా ఈ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవచ్చునని తెలిపారు. వేసవి సెలవులలో విద్యార్థులలోని సృజనాత్మకతను పెంపొందించడానికి ఉపయోగపడే ఈ ఉచిత సమ్మర్ క్యాంపును ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పడి లేచిన కెరటం రాయల శేషగిరిరావు

**-ఉన్నత విలువలతో కూడిన రాజకీయాల్లో రాణించిన నాయకుడు రాయల**

**-రాయల వెంకట శేషగిరిరావు విగ్రహానికి నివాళు లర్పించిన మాజీ ఎంపీ నామ**



ఖమ్మం( క్రైమ్ మిర్రర్): ఉన్నత విలువలతో కూడిన రాజకీయాల్లో రాణించిన గొప్ప నాయకుడు రాయల వెంకట శేషగిరిరావు అని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం నాడు తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో కీర్తిశేషులు రాయల శేషగిరిరావు నివాసానికి తల్లాడ మండలం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాయల అభిమానులతో కలిసి వెళ్లి ఇటీవల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించిన రాయల విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాయల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రాయల శేషగిరిరావు 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో తన ప్రధాన అనుచరుడుగా 20 సంవత్సరాలు పాటు ఆయనతో అనుబంధం ఉందన్నారు. రాయల తాను రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నామన్నారు. ఆయనకు రావాల్సిన పదవులు రాలేదనీ అయినా ఏనాడు నిరుత్సాహానికి గురికాలేదనీ ఆయన పడి లేచిన కెరటంలా ముందుకు సాగారన్నారు. ఎప్పుడు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై పని చేశారని రైతు నాయకుడిగా రైతాంగ సమస్యలపై పోరాడి వారి గుండెల్లో చిరస్థాయిగా ఇప్పటికీ, ఎప్పటికీ నిలిచి ఉంటారన్నారు. రైతాంగ సమస్యలపై పోరాటం చేస్తూ రైతు నాయకుడిగా డిసిసిబి డైరెక్టర్ గా డీసీఎంఎస్ చైర్మన్ గా ఎనలేని కృషి చేశారని తెలిపారు. రాయల ఒక తల్లాడ మండలం కు మాత్రమే పరిమితమైన వ్యక్తి కాదు ఆయనకు జిల్లా వ్యాప్తంగా అభిమానులు ఉన్నారని ఆయన ద్వారా ఎందరో లబ్ధి పొందినారన్నారు. రాయల లేని లోటు ఇటు కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటన్నారు. అనంతరం అదే గ్రామంలో కొండపల్లి చంద్రశేఖర్ ఇటీవల మరణించారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కూడా నామ పరామర్శించారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్ వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు మోరంపూడి ప్రసాదరావు మొండితోక జయకర్ రంగిశెట్టి కోటేశ్వరరావు వజ్రాల రామిరెడ్డి బద్దం కోటిరెడ్డి కేతినేని చలపతిరావు మువ్వ మురళీధర్ రావు నాయుడు శ్రీను మాజీ ఎంపీటీసీ కోపేల కనకయ్య, నూతనకల్ మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ సూతగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు